జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 22 ఏప్రిల్ 2026 పేజీలు : 14







2 లో..

**ఎన్యుమరేటర్ల పాత్ర ఎంతో కీలకం**

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని చదువుల్లో,

# ఆటల్లో విద్యార్థులు ముందుండాలి...!

- జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్

దామరచర్ల ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

**దామరచర్ల, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు



2 లో..



## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలి

తమ్మర బండపాలెం ధాన్యం కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వార్త 2లో

## పిడుగుపాటుకు లేగ దూడలు మృతి

**నాంపల్లి, ఏప్రిల్,21(ప్రజా జ్యోతి):**

మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో కురిసిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు, ఉరుముల్ మెరుపులతో కూడిన వడగండ్ల వాన భారీగా కురవగా, పిడుగుపాటుకు గుర్రై రెండు లేగ దూడలు మృతి చెందాయి. దీంతో కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం స్పందించి పిడుగు పడి లేగ దూడలు మృతి చెందడంతో కుటుంబీకులు నష్టపోయారు. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు.



## పేద ప్రజలకు ఒక వరం సీఎం రిలీఫ్ ఫండ్

### మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు21(ప్రజా జ్యోతి): చండూరు మున్సిపాలిటీ కి చెందిన మహమ్మద్ నజీర్ కుమార్తె అయానా ఆరోగ్యం బాగాలేదని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 2,50,000 రూపాయల ఎల్ఓసిని మంగళవారం నాడు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కొన్ని లక్షల మందికి ప్రాణాలు కాపాడుతుందని, పేద ప్రజలకు ఇది ఒక వరం లాంటిదని తెలిపారు. ఈ సందర్భంగా పాప తల్లిదండ్రులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



## మిర్యాలగూడ డీఎస్పీగా టి.ఆనంద రెడ్డి

**మిర్యాలగూడ,ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ సూపరింటిండెంట్ ( డి.ఎస్.పి)గా తుమ్మ ఆనంద్ రెడ్డిని నియమిస్తూ డిజిపి కార్యాలయం నుంచి ఉత్తర్వులు మంగళవారం వెలువడ్డాయి. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కే రాజశేఖర్ రాజు బదిలీపై సిఐడి వింగ్ కు వెళ్లగా ఆయన స్థానంలో రాష్ట్ర ఇంటలిజెన్స్ లో పనిచేస్తున్న ఆనంద్ రెడ్డి నియామకమయ్యారు. ఆనంద రెడ్డి గతంలో ఎస్సైగా, సీఐగా హాలియా, మిర్యాలగూడలో, దేవరకొండ డిఎస్పీ గా పనిచేసిన అనుభవం ఉంది. విధి నిర్వహణలో నిబద్ధత కలిగిన వ్యక్తిగా ఆనంద రెడ్డికి మంచి పేరు వుంది. ఇప్పటివరకు డిఎస్పీగా పనిచేసిన రాజశేఖర్ రాజు కూడా మిర్యాలగూడ పై తనదైన ముద్ర వేశారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**రోజుకు 10 వేల మెట్రిక్ టన్నుల సేకరణే లక్ష్యం**

**కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సకల సౌకర్యాలు కల్పించాలి**

**తమ్మర బండపాలెం ధాన్యం కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**

**కోదాడ రూరల్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**

జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కోదాడ మండలం తమ్మర బండపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం నాణ్యతను పరిశీలించి, కొనుగోలు ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా 340కి పైగా కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని, సోమవారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 8,900 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. గతంలో



రోజుకు 5 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేవారమని, ప్రస్తుతం కోతలు ముమ్మరం కావడంతో రోజుకు 10 వేల మెట్రిక్ టన్నులు సేకరించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు.

## రైతులకు అసౌకర్యం కలగవద్దు:

ఎండల తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, నీడ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తేమ కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించాలని, అన్-లోడింగ్ ప్రక్రియలో జాప్యం జరగకుండా



చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణాకు ఇబ్బంది కలగకుండా అవసరమైతే లారీల సంఖ్యను పెంచాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు మరియు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఎన్యుమరేటర్ల పాత్ర ఎంతో కీలకం

**ఆలేరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

జనాభా లెక్కల సేకరణ గురించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమం ముగింపులో తాహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ జనాభా లెక్కల సేకరణ విషయంలో ఈ మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న విషయాలు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఎంతో కీలకమైనవని, సర్వేను చాలా జాగ్రత్తతో నిర్వహించినట్టయితే రాబోయే తరాలకు ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు. ఈ సేకరణ ద్వారానే రాబోయే కాలంలో అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన ఎన్నో విషయాలు సాధ్యమవుతాయని అందువల్ల జాగ్రత్తగా సమాచారాన్ని సేకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు కూడా సూచనలు చేస్తూ, మీ మీ ఇళ్లకు వచ్చినప్పుడు సరైన సమాచారం అందించాలని, అలా అందించినప్పుడే సరైన అభివృద్ధి ప్రణాళికలకు సాధ్యమవుతాయని ఆయన అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన బ్లాక్ లను, వాటికి




సంబంధించిన మ్యాపులను సరిచూసుకొని ఫీల్డ్ మీదకి వెళ్లాలని, ఫీల్డ్ లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామ స్థాయిలో ముందస్తు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు దూడల వెంకటేష్, తిరుపతి రెడ్డి ఉపాధ్యాయులు దశమంత రెడ్డి, నాగేశ్వర్ రావు, లచ్చునాయక్, నరేష్, జ్యోతిర్మయి, జ్యోతి, నాగలక్ష్మి, ఏ ఎస్ ఓ మహేష్, భవాని, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని చదువుల్లో, ఆటల్లో విద్యార్థులు ముందుండాలి...!

**- జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్**

**దామరచర్ల ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల తనిఖీ**

**దామరచర్ల, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలు వినియోగించుకొని విద్యార్థులు చదువుల్లో, క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. మండల కేంద్రమైన దామరచర్ల లోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. వాటిని విద్యార్థులకు వివరించడంతోపాటు, విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని చెప్పారు. గురుకుల పరిసరాలను, వంట రూమ్ స్టోర్ రూమ్లను పరిశీలించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ లో భాగంగా సెలెక్ట్ అయిన విద్యార్థులకు క్రీడ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఖో -ఖో, బేస్ బాల్ కు సంబంధించిన కోర్టులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్, తహసిల్దార్ జవహర్లాల్, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.







# తహసిల్దార్ కు సన్మానం .



నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:

సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కోదాడ నియోజకవర్గం వర్గ కమిటీ ఆధ్వర్యంలో నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నడిగూడెం మండల తహసిల్దార్ సోమపశీగు సూరయ్య గారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం మైనది ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు చింతాబాబు మాట్లాడుతూ అటెండర్ స్థాయి నుంచి అంచెలు అంచలుగా ఎదిగి తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా సంతోషంగా ఉందని నేటియువత సూరయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు మండల ప్రజల సమస్యలను పరిష్కరించి ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు సోమ పశీగువెంకటయ్య నడిగూడెం మండల అధ్యక్షులు చారాల వెంకటాచారి మరియు మండల కార్యదర్శి వీరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతోనే రైతులకు అధిక ఆదాయం

## సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు వెయ్యాలి

## కూచిపూడిలో ఉచిత విత్తనాల పంపిణీ:

## ఉద్యాన అధికారిణి పై అనిత



కోదాడ రూరల్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):

రైతులు సంప్రదాయ పంటల కంటే కూరగాయల సాగుపై దృష్టి సారించినట్లయితే అధిక లాభాలు గడించవచ్చని కోదాడ ప్రాంతీయ ఉద్యాన అధికారిణి అనిత పేర్కొన్నారు.మంగళవారం కోదాడ మండలం కూచిపూడి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాసాని సంధ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.?ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి అనిత మాట్లాడుతూ,వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, మునగ, పూల తోటల సాగు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం మార్కెట్‌లో కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకొని సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని కోరారు.?గ్రామ సర్పంచ్ కాసాని సంధ్య మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యంరాజు, ఉద్యాన వాలంటీర్ శీరంశెట్టి బాబూరావుతో పాటు రైతులు నాగేశ్వర్ రావు, రామకృష్ణ, తెల్లగొర్ల పుల్లయ్య, నాగరాజు, బదావత్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం .

నడిగూడెం, ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు శెట్టి రజిని ని మంగళవారం ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు సంబంధించి వివిధ అంశాలలో ముందుండి విజయవంతంగా పూర్తి చేస్తున్న నేపద్యంలో ఆమెను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఇంటర్ విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించడంతో లెక్చరర్లు, ఉపాధ్యాయులను అభినందించారు. అందరి సహకారంతో నూరు శాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపాల్ వాణి అన్నారు. మండలంలో కూడా గురుకుల బాలికలు టాపర్స్ గా నిలవడం అభినందనీయం అన్నారు. పాఠశాలకు ఎంతో గర్వకారణం అన్నారు. రజిని గతంలో సావిత్రిబాయి పూలే అవార్డును కూడా అందుకున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు రజనీ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. సన్మాన గ్రహీత రజనీ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో విజయవంతంగా నిర్వహించిన ఫలితంగానే తనకు




గుర్తింపు లభించింది అన్నారు. ఇకముందు కూడా ఇదే విధంగా పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్న పిల్లలకు బలమైన పౌష్టికాహారం



నార్కట్ పల్లి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి మండలం పోతినేని పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి విధిగా ప్రభుత్వం నుండి అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయని, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు, పౌష్టికాహారం లో ఇటువంటి ఇబ్బందులు కలగకుండా నిత్యం చిన్నపిల్లల ఆటపాటలు చూస్తూ విద్యాభ్యాసం చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి వస్తున్న అనేక పోషకహారాన్ని పిల్లలకు అందజేస్తూ వారి ఎదుగుదలకు ఎంతో కృషి చేస్తున్నామని, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రం నుండి వారికి ఆరోగ్య రక్షణ కు పౌష్టికాహారం అందజేస్తున్నామన్నారు. సరైన సమయంలో సరైన జీతం అందజేయాలని, టీచర్ శంకరమ్మ, ఆయా యాదమ్మ ప్రభుత్వాన్ని కోరారు.

# ఎల్లారెడ్డిగూడెం రెండో వార్డులో అండర్ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

నార్కట్ పల్లి, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో ప్రతి ఇంటికి డ్రైనేజ్ సమస్య ఎదురవుతుండడంతో గ్రామ సర్పంచ్ ఇల్లందుల కిట్టు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పైపులతో శాశ్వత పరిష్కారం చేయడం వలన గ్రామస్తులు సర్పంచ్కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి గారిని కలిసిన అంజన పల్లి గ్రామ సర్పంచ్.

త్రిపురారం, ఏప్రిల్ 21 ( ప్రజా జ్యోతి

త్రిపురారం మండల కేంద్రంలోని అంజనపల్లి గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు గారి కుమార్తె వివాహానికి నాగార్జునసాగర్ లో మాజీ మంత్రి వర్యులు శ్రీ కుందూరు జానారెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . వారి వెంట గ్రామ ఉపసర్పంచ్ బురి ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కందుల వెంకటేశ్వర్లు మడుపు మహేష్ ఏడుకొండలు తో కలిసి వివాహ పత్రికను అందజేయడం జరిగినది.



# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం .. సిడిపిఓ స్వరాజ్యం రేఖల

**ఆలేరు ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి)**

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సిడిపిఓ స్వరాజ్యం రేఖల అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ప్రతి గర్భిణీ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా తీసుకోవాలని సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ప్రసవం అనంతరం ముర్రుపాలు తప్పనిసరిగా పాటించాలని ఆరు నెలల వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వాలన్నారు. ఆరు నెలలు పూర్తయిన వెంటనే అనుబంధ పోషకాహారం ప్రారంభించి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల తల్లికి రూము క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషకారాన్ని గర్భినీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దివ్య మకరజ్యోతి కార్తీక్, ఉపసర్పంచ్ లత, సూపర్వైజర్ లు జ్యోతి, ఆండాలు అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్త తల్లులు తదితరులు పాల్గొన్నారు





# ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి .. సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



**నడిగూడెం ,ఏప్రిల్ 21, ప్రజా జ్యోతి:**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని స్థానిక గురుకుల పాఠశాల హాస్టల్లో,ఎస్సీ బాలుర హాస్టల్లో నేషనల్ వెక్టర్ బోర్న్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం లో దోమల మందు నివారణ కొరకు ఆల్ఫా సైపర్ మైత్రిన్ దోమల మందు ను పిచికారి చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమల వల్ల అనేక విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి దోమల నివారణ ఒక్కటే మార్గమన్నారు.హాస్టల్లో ఉండే విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని పాఠశాల,హాస్టల్ పరిసరాలలో దోమల మందు పిచికారి చేయించడం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామాల్లో పారిశుధ్య పనుల కొరకు ప్రత్యేక చోరవ తీసుకుంటుందన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాల్లో పారిశుధ్య పనులలో సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి,సబ్ యూనిట్ ఆఫీసర్ సురేందర్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ అమర్,పల్లె దావకాన డాక్టర్ హరినాథ్,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఆశా కార్యకర్తలు సైదమ్మ, లక్ష్మి,సునీత, ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# బీ జే పీ అనుసరిస్తున్న బీ జే పీ మతతత్వ మోడీ ప్రభుత్వం

## కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా కార్మిక వర్గ పోరాటాలు తీవ్రమవుతున్నాయి

## ఆర్.జనార్ధన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు,గడ్డం నాగరాజు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి

**ఆలేరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

కేంద్రంలో బీజేపీ మతతత్వ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,కార్పోరేట్ సంస్థల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గ పోరాటాలు ముందుకు వస్తున్నాయని అందులో భాగమే ఉత్తరప్రదేశ్ లోని నోయిడా లో మోడీ అనుచరుడు ముఖ్యమంత్రి యోగి అదిత్యనాథ్ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సంఘటిత, సమరశీల పోరాటాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.

సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు లో హమాలీ కార్మికులు ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎనిమిది గంటల పని అమలు చేయాలని, కాంట్రాక్టీకరణ, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని,పని ప్రదేశాలలో ప్రమాదాలు అరికట్టాలని,దేశంలో ఉత్తరప్రదేశ్ నోయిడా,తదితర ప్రాంతాలలో కార్మిక వర్గంపై అమలు చేస్తున్న నిర్భంధం,అక్రమ కేసులను ఎత్తివేయాలని బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ నినదించారు.ఈ సందర్భంగా జనార్ధన్,నాగరాజు మాట్లాడుతూ,కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలు, హక్కుల ను హరించివేయడమే మోడీ ప్రభుత్వం ఎంచుకున్నదని,మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను 140 వ పోరాట మేడే స్ఫూర్తితో ఎదుర్కోవాలని,మేడే అందించిన చైతన్యంతో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులతో పాటు లక్షలాది మంది కార్మికులు పోరుబాటలో నడువాలని,కూలీ రేట్లు,వేతనాలు పెంచుకునే విధంగా,కనీస వేతనం 30 వేలు ఇచ్చే విధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు తమ్మడి అంజయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వడ్లకొండ బాలరాజు.ఆలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ కార్మికులు దొప్ప వెంకటేష్, కర్రె శ్రీకాంత్,జెట్ట పాండు, దొప్ప వెంకటేష్,డిగొండ నరసింహులు,జోగు కుమార్, జెట్ట శ్రీను,కోటగిరి సురేష్,చిన్నం దానయ్య,దడిగే నరేష్,పిట్టల రమేష్, గుండు నరేందర్ బాబు,కడకంచి మహేష్, అంగిడి వెంకటేష్,వగ్గు బాల సిద్దులు, అయిల కృష్ణ,బండి ప్రశాంత్, దొప్ప ప్రమీల,నోముల నర్సమ్మ,నోముల ఉపేందర్, జూకంటి సిద్ధులు, చిన్ని ఆంజనేయులు,జట్ట గణేష్, మారెబోయిన పరుశురాములు, దడిగ రవి, కర్రె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ శభాష్ అనే విధంగా పని

**ఆలేరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామ సర్పంచ్ సిరిమర్తి రేణుక నరసయ్య గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చేందుకు మంగళవారం గ్రామంలో ఉండే మోరి నీ సిబ్బందిని పక్కకు పెట్టి స్వయంగా పారతో మోరీ తీశారు. వారిని చూసి గ్రామ వార్డు మెంబర్ కుర్రి సాయికుమార్ కూడా పారిశుద్ధ పనులు నిర్వహించారు. ఇలా జరుగుతున్న పనిని చూసి గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు. ఇలాంటి సర్పంచి రావడం గ్రామానికి ఎంతో సంతోషకరమన్నారు. వారి వెంబడి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు ఉట్కూరు సురేష్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించండి



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు ఉపాధి హామీ కూలీలను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను పనుల వద్దకు వెళ్లి కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిని ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నం భోజనం, వంటి పలు మౌలిక సౌకర్యాలను పిల్లలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా ఎంతో అనుభవజ్ఞులు అని మా బోధనలతో విద్యార్థులను తీర్చిదిద్దుతామని వారికి హామీ ఇచ్చారు. గుజ్జ గ్రామము చుట్టూ పలు కాలనీలు, గూడాలు ఉన్నాయని బస్సు సౌకర్యం లేక విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని తల్లిదండ్రులు వివరించారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకరించి పాఠశాలకు బస్సులు ఏర్పాటు చేస్తే పిల్లల సంఖ్య పెరుగుతుందని ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ పై దుష్ప్రచారం

**టీపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్**

**ఆలేరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

బిజెపి రాజకీయ లబ్ధి కోసమే మహిళా బిల్లుతో పాటు పునర్విభజన బిల్లును కూడా ప్రవేశపెట్టి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు ద్రోహం తలపెట్టిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల జనాభా ప్రతిపాదికన అక్కడ ఎక్కువ ఎంపీ సీట్లు రుపించి తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాల అధికారాన్ని దెబ్బతీయడం కోసం మహిళా బిల్లు మీషతో పునర్విభజన బిల్లును ఆమోదం చేయించాలని భారీ కుట్రను మోడీ ప్రభుత్వం పూనుకుంటే కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని తెలిపారు. కాంగ్రెస్ మహిళలకు వ్యతిరేకమంటూ దుష్ప్రచారం చేస్తున్న బిజెపి అసలు మహిళలకు రిజర్వేషన్ కల్పించిందే రాజీవ్ గాంధీ ఆయంలో అన్న విషయాన్ని తెలుసుకోవాలని చెప్పారు.



ప్రతిభ పటేల్ మీరా నాయరూ వంటి మహిళను రాష్ట్రపతి స్పీకర్ పదవులకు ఎంపిక చేసిన ఘనత కాంగ్రెసు దేనని అన్నారు. ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ పీవీ నరసింహారావు ప్రధాన మంత్రులుగా ఉన్నప్పుడు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన చరిత్ర కాంగ్రెస్కు ఉందన్నారు. బిజెపిని నమ్మ పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. ఎక్కువ స్థానాలలో ఉత్తరాదిలో పెంచుకోవడం ద్వారా మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలన్న బిజెపి కుట్లను కాంగ్రెస్ సాధన ఇవ్వదని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు

# వడగండ్ల వానతో తడిసి ముద్దయిన ధాన్యం

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి



నాంపల్లి, ఏప్రిల్,21(ప్రజా జ్యోతి):మండల వ్యాప్తంగా మంగళవారం అకాల ఈదురు గాలులకు, కురిసిన వడగండ్ల వానతో సుంకిశాల, మెల్లవాయి, నాంపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు రైతన్నకు వచ్చిన కొద్దిపాటి దిగుబడిని అమ్ముకొని సొమ్ము చేసుకుందామని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చారు. మంగళవారం భారీగా కురిసిన వడగండ్ల వానకు దాన్యం తడిసి ముద్దవ్వడంతో పాటు వరదలో కొంత దాన్యం కొట్టుకుపోయింది. పొలంలో నేల కొరిగిన గింజలు రాలిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడగండ్ల వానతో అన్నదాతలకు అపార నష్టం కలిగింది. తుడిచిన వరి ధాన్యాన్ని ఏ షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఐఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. మిల్లర్లతో మాట్లాడి తేమ శాతం లేకుండా ధాన్యాన్ని లారీలలోకి ఎత్తాలని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని కేటాయించిన గిట్టుబాటు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఈదురు గాలులతో, వడగండ్ల వానతో మరోపక్క పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. కాసేపు విద్యుత్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల ఇంటిపై కప్పులు కూలిపోయాయి.

# ఉచిత పాలిటెక్నిక్ సెంటర్లో రెండో విడత మెటీరియల్ పంపిణి



**విద్యార్థులు కష్టపడి చదివి మంచిర్యాంకులు సాధించాలి**

**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ,అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (అస్క్), కోదాడ ఉచిత పాలిటెక్నిక్, టీజీ ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో రెండో విడత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క్ సభ్యులు స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మాగి గురవయ్య, రిటైర్డ్ ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ కుడుముల స్వామి దాసులు పాల్గొని మెటీరియర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రవేశ పరీక్షకు సమయం తక్కువ ఉన్నందున ఉపాధ్యాయులు చెప్పే అంశాలు జాగ్రత్తగా విని ఇంటిదగ్గర బాగా మోడల్ పేపర్స్ ప్రాక్టీస్ చేసి ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు తెచ్చుకొని మీకు నచ్చిన కోర్సు ఎంచుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి గారు, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, నందిపాటి సైదులు, చేకూరి రమేష్, అమరబోయిన వెంకటరత్నం, మేళ్లచెరువు వీరభద్రం, కనుకు శ్రీకాంత్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 193



వ మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు అర్వపల్లి శ్రీనివాసరావు, హేమలత, మణికంఠ, లలిత కీర్తి, రోహిత్, కొత్త ప్రసాదరావు, సరస్వతి, మేడి భిక్షమయ్య, కొండ్లె.విజయలక్ష్మి ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు డి. హనుమంతరావు,వి.కృష్ణమూర్తి,సెక్రటరీ తిరుపతయ్య,శిరీష,బ్యాటరీచారి ఉమామహేశ్వరరావు,పెద్ది శేషు,ఆకుల పుల్లారావు,క్రాంతి బిఎల్ఎన్ రెడ్డి బి. సత్యం,వి.రామారావు,కె రవి కుమార్,డాక్టర్ శ్రీకాంత్,పీ శ్రీనివాసరావు రామకృష్ణ పవన్,సతీష్,రంగా.శ్రీను,ప్రకాష్,లక్ష్మారెడ్డి, నరేష్, గాంధీ, వి.రాంప్రసాద్, వెంకటకృష్ణ, విశాల్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపాక లో ఫీల్డ్ అసిస్టెంట్ లో నియమించండి

### ఐదేళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్ లేక కూలీలకు ఇబ్బందులు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసచారి డిమాండ్



**సంస్థాన్ నారాయణపురం,**

ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పుట్టపాక గ్రామంలో సిపిఎం బృందం పర్యటించి ఉపాధి హామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాసచారి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా పుట్టపాక గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారం వారం తాము చేసిన పనులకు ఎన్ని డబ్బులు వచ్చేయో స్లిప్పులు ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసే చోట టెంటు వేయాలని, గడ్డపారలు మెడికల్ కిట్లు ఇవ్వాలని, దూర ప్రాంతానికి వెళ్తే రవాణా సౌకర్యం కల్పించాలని శ్రీనివాస్ ఆచారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు దొంతగోని పెద్దలు, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు చింతకాయల నరసింహ, నాయకులు దొంతగోని శంకరయ్య, గాజుల అంజయ్య, ముత్యాలు, సిరిపంగి అంజమ్మ, చుక్క రమాదేవి, గురుజ యాదమ్మ, నేలగట్టే మమత, అయితరాజు ముత్తమ్మ, సుక్క రజిత తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో రేస్ ప్రభంజనం




**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

జేఈఈ మెయిన్స్ సెషన్- 2 ఫలితాలను సోమవారం ఎన్ టి ఏ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ పట్టణంలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన మొక్క చరణ్ సాయి 99.56 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో 1583,

చిలుకూరు భాను శంకర్ 98.76 పర్సంటైల్ 5225, ఐ. కృష్ణ చరణ్ 97.25 పర్సంటైల్ సాధించి 6274 ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు వివిధ కేటగిరి విభాగాలలో గుండ్లపల్లి రమ్యశ్రీ (ఈడబ్ల్యూఎస్) 431, చింతకాయల కార్తీక్1489 (ఓ బి సి), బానోతు గణేష్6148 , ఎం .సంజీవ్ 9132లు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన 100 మంది విద్యార్థులు .అడ్వాన్స్ కు అర్హత సాధించారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు రేస్ విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఎన్ఐటీల, ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షల్లో తమ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## నిడమానూరు అంగన్వాడిలో బడిబాట



నిడమానూరు,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): నిడమనూరు అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడలో భాగంగా అంగన్వాడి బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఆర్ బీ స్ కే పూర్ణచంద్రరావు మాట్లాడుతూ గర్భిణీలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. పోషణ పక్వాడ సందర్భంగా పోషణకు సంబంధించిన మిల్లెట్స్ గురించి వారికి తెలిపారు. పోషకాహారం పిల్లల పెరుగుదల గర్భిణీ, బాలింతలో పోషకాహారం పై చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు తదితర వాటిలో పోషకాలు ఉంటాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు నిత్యం ఆహారంలో ఆకుకూరలు పాలు,గుడ్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు .పిల్లల మెదడు అభివృద్ధికి పౌష్టికాహారం అవసరమని ఈ పోషణ పక్వాడ కార్యక్రమంలో వచ్చినటువంటి తల్లిదండ్రులకు లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ జిల్లా రాజేశ్వరి, వహీదా పద్మజ, అలివేలు, పద్మ ,ఝాన్సీ ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి అంగన్వాడీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

### -నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం

నిడమానూరు,ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి): మండలంలోని ముకుందాపురం సెక్టార్ పరిధిలో ఎర్రబెల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో గ్రాడ్యుయేషన్ డే భాగంగా వేయి రోజులు ప్రాముఖ్యత గురించి వివరించారు . అదేవిధంగా ఒక గర్భిణీ స్త్రీ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు రెండు ఏళ్ల వరకు గల కాలాన్ని వేయి రోజులంటారు. ఇప్పుడు శిశువు యొక్క పోషణస్థితి మంచిగా ఉంటే పిల్లవాడు అన్ని రకాల అభివృద్ధిలో ముందు ఉంటారు . ఎర్రబెల్లి గ్రామంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ చేశారు .ఈ కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి , ఏ సి డి పి ఓ సువర్ణ , సూపర్వైజర్స్ ఫరీదా



భేగం ,రమాదేవి ,శృతి, ఐసిపిఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ మహేష్ , గ్రామ సర్పంచ్ అయితగోని మధు, ఉప సర్పంచ్ కందుకూరి నవీన్ , పంచాయతీ సెక్రెటరీ మురళి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి, కోటయ్యః , ముకుందాపురం సెక్టార్ అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు, గ్రామస్థులు, తదితరులు,పాల్గొన్నారు

## స్వయం ఉపాధి అవకాశాలపై మహిళలు ఆశక్తిని పెంచుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టి.నాగిరెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 21**

(ప్రజాజ్యోతి)మహిళలు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన, శిక్షణ పొంది ఉపాధి అవకా శాలు,కల్పించు కోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి టీ నాగిరెడ్డి సూచించారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో సేర్ఫ్ ( సొసైటీ ఫర్ ఎలిమి నేషన్,ఆఫ్ రూరల్ పావర్టీ ) సహకారంతో ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉదిత టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ లో ఏంపవ రింగ్ రూరల్ స్వయం సహాయక,సంఘాల మహిళలకు గార్మెంట్ కటింగ్,స్కిల్స్ ఫర్ స్కూల్ యూనిఫార్మ్స్ పై శిక్షణ,పొందిన మహిళలకు ధృవ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ భువనగిరిలోని ఉదిత,స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో భువనగిరి వలిగొండ,బీబీనగర్ యాదగిరి గుట్ట,రామన్నపేట,మూట కొండూరు,తుర్కపల్లి బొమ్మలరామారం, మరియు రాజపేట మండలాలకు చెందిన సుమారు 200 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇవ్వడం అభినంద నీయ మన్నారు. జిల్లా అడిషనల్ గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి. కే. జంగారెడ్డి మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలకు వచ్చే నెలలో జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు చేసే అవకాశాన్ని శిక్షణ పొందిన మహిళలకు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ తో శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమణ భువనగిరి ఏపీఎం మల్లేష్,ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు పాశం. అలివేలు జనార్ధన్, మోత్కూర్ ట్రైనింగ్ సెంటర్ అధికారి లక్ష్మీనారాయణ ట్రైనింగ్ టీచర్స్ పబ్బుల. విజయ, గీత, మహిళలు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల రేస్ హీట్... 6 నామినేషన్లు దాఖలు

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)**

పోచంపల్లి పురపాలక సంఘంలో కో-ఆప్షన్ సభ్యుల (4) ఎన్నికకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసింది. గడువు ముగిసే సమయానికి మొత్తం ఆరు (6) నామినేషన్లు అందినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. మున్సిపల్ పరిపాలనలో ప్రత్యేక పరిజ్ఞానం లేదా అనుభవం కలిగిన సభ్యుల కోసం ఉన్న రెండు స్థానాలకు మద్ది మధుసూదన్ రెడ్డి, బండారు ప్రకాష్ రెడ్డి తమ నామినేషన్లు దాఖలు చేశారు. మహిళా సభ్యుల రెండు స్థానాలకు సంగెం లలిత భర్త చంద్రయ్య, బోడ రమాదేవి భర్త సత్యనారాయణ, దరఖాస్తులు సమర్పించారు.

ఇక అల్పసంఖ్యాక వర్గానికి చెందిన సభ్యుల విభాగంలో జనరల్ కేటగిరీకి సయ్యద్ ఏజాస్, మహిళా సభ్యురాలిగా మహమ్మద్ రసూల్ భర్త ఖదీర్ నామినేషన్లు దాఖలు చేశారు.

నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులను ప్రకటించి, తదుపరి ఎన్నికల ప్రక్రియను కొనసాగించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె.అంజన్ రెడ్డి వెల్లడించారు.

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి

**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 21, (ప్రజాజ్యోతి):**

మండల పరిధిలోని వద్య తండా గ్రామ పంచాయతీలో విషాద ఘటన చోటుచేసుకుంది. సేవ్యా తండాకు చెందిన పేద రైతు బాణావత్ హన్మ (తండ్రి: బిచ్చ) కు చెందిన రెండు ఆవులు మంగళవారం కురిసిన అకాల వర్షం, గాలివానలో పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాయి.పాలు అమ్ముకుని జీవనం సాగించే ఈ రైతు కుటుంబానికి పశువులే ప్రధాన ఆధారం.ఒక్కసారిగా రెండు ఆవులు మృతి చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడింది. బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగా, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ సర్దార్ స్పందిస్తూ, ప్రకృతి విపత్తుతో తీవ్ర నష్టం చవిచూసిన రైతు హన్మను ప్రభుత్వం వెంటనే



ఆదుకోవాలి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి



నష్టపరిహారం మంజూరు చేయాలి అని కోరారు.అలాగే గ్రామస్తులు కూడా బాధిత రైతుకు తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలకు విద్యార్థులే వారధులు ప్రిన్సిపల్ రవికుమార్






**నాగార్జున సాగర్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక వారోత్సవాలు నాగార్జున సాగర్ గురుకుల పాఠశాలలో రెండో రోజు అత్యంత అత్యంత వైభవంగా ప్రిన్సిపల్ రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు,ఈ సందర్భంగా విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ పోటీల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాలు కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలను,ముఖ్యంగా రేపటి పౌరులైన విద్యార్థులను భాగస్వామ్యం చేయడం శుభపరిణామమని అన్నారు.చదువుతో పాటు సమాజం పట్ల అవగాహన,నాయకత్వ లక్షణాలు అలవడినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు అని ఆయన పేర్కొన్నారు,పాఠశాలలో నిర్వహించిన క్విజ్,వ్యాసరచన,పోటీలు,కవితా పఠనం మరియు నృత్య పోటీల్లో విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని ఆయన ప్రశంసించారు.విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ప్రగతి ప్రణాళికపై తమ ప్రసంగాల ద్వారా చూపిన ఉత్సాహానికి ఆశ్చర్యపరిచిందని కొనియాడారు.వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవలో జనసేన

**నాగార్జున సాగర్,ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి**

రాజకీయాలంటే కేవలం విమర్శలే కాదని, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే అసలైన రాజకీయం అని జనసేన నాయకులు ఫణి కృష్ణ నిరూపిస్తున్నారు. మంగళవారం జనసేన పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే లక్ష్యంతో,నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కూటమి నేతల సహకారంతో ఆయన వినూత్న సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పోస్టాఫీసు వద్ద పెన్షన్ కోసం గంటల తరబడి వేచి చూసే వృద్ధులు,వికలాంగులు మరియు బస్టాప్‌లలో వేచి ఉండే ప్రయాణికుల సౌకర్యార్థం ఫణి కృష్ణ తన సొంత ఖర్చుతో 20 సిమెంట్ బెంచీలను నిర్మించి ఆయా స్థానాల్లో ఏర్పాటు చేశారు,సేవా దృక్పథంలో తాను ఎవరికీ తీసిపోనని ఆయన ఈ సందర్భంగా చాటిచెప్పారు.ఈ సేవా కార్యక్రమంలో కూటమి పక్షాలైన బీజేపీ,



టీడీపీ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫణి కృష్ణ చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రాందాస్, తంగరాజు,మంద విజయ్.టీడీపీ నేతలు టౌన్ అధ్యక్షుడు నాగవర్ధన్,బాత్తుల నాగార్జున.మైనారిటీ సోదరులు,శైలు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం సేవలు మరువ లేనివి

**కోదాడ టౌన్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

కోదాడ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత కోచింగ్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఎంఎస్ జూనియర్ కాలేజ్ లో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క) ఆధ్వర్యంలో వేసవిలో 10 వ తరగతి పూర్తి పరీక్షలు రాసిన విద్యార్థులు పాలిటెక్నిక్, టీజీఆర్ జెసి లలో ప్రవేశానికి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు రమేష్ కళాశాలలో ఆస్క సభ్యులకు కొంత నగదును అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం 2012లో స్థాపించి 15 సంవత్సరముల పాటు పేద విద్యార్థులకు గతంలో వీఆర్వో, వీఆర్ఏ, కానిస్టేబుల్స్ ఉద్యోగాల కొరకు కోచింగ్ తీసుకొని ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించి స్థిరపడడం అభినందనీయమన్నారు.



ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు కోచింగ్ ద్వారా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి పాలిటెక్నిక్, టిజి ఆర్ జేసి లో సీట్లు సాధించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, కోర్స్ కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు, ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్, రావు, కన్నయ్య సార్, నిర్వాహకులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి

## తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం భూముల రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుపై పునరాలోచించాలని ఒకవేళ మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సంటేజ్ చేయాలి తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాష్ట్ర రియల్ ఎస్టేట్ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రిజిస్ట్రేషన్ చార్జీలను గత ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.తిరిగి నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచితే సామాన్య ప్రజలకు ఇబ్బందిగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలు కానుందని వివరించారు.మార్కెట్ విలువలు పెరగడం వల్ల సామాన్య ప్రజలకు బిల్డింగ్ పర్మిషన్ తో పాటు ఎల్ ఆర్ ఎస్ కు విపరీతంగా డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.మార్కెట్ రేట్లు పెంచడంతో సామాన్య ప్రజలు కనీసం ఇంటిని నిర్మించుకునే పరిస్థితిలో ఉండలేరని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కొనసాగుతున్న చార్జీలని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఒకవేళ భూముల మార్కెట్ వ్యాల్యూ పెంచితే రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గించాలి 3% పర్సెంట్ చేయాలి గతంలో ఎల్ అర్ ఎస్ కోసం ఆన్లైన్లో 10000 రూపాయలు చెల్లించిన వారికి మున్సిపాలిటీ అధికారులు ఆప్షన్ తీసుకోవట్లేదు అని చెబుతున్నారు. అవి కూడా ఎల్ఆర్ఎస్ పెండింగ్ లేకుండా రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం అమలు చేయాలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కొరకు వెయ్యి రూపాయలు కట్టినవే అమలు చేస్తున్నారు పదవేల రూపాయలు కట్టినవి అమలు చేయట్లేదని అన్నారు. 142 సబ్ రిజిస్టర్ ఆఫీసులు ఉన్నవి ఒక పది మాత్రమే సుమారు సొంత భవనాలు ఉన్నవి మిగతా అన్ని అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి వాటన్నిటిని కూడా పరిశీలించి కొత్త భవనాలు స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేసి సబ్ రిజిస్టర్ కార్యాలయలు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి సూర్యాపేటలో కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఎనిమిది గుంటల స్థలం భూమి యజమానులు సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసుకు రిజిస్ట్రేషన్ చేశారు. కావున దానికి నిధులు కేటాయించాలని సూర్యాపేట జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. కొత్త భవనాలు ఏర్పాటు చేయాలి ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దేవత్ కిషన్ నాయక్. రాష్ట్ర కోశాధికారి పాల సైదులు, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్ కుమార్,రాష్ట్ర




సహాయ కార్యదర్శి కంభంపాటి అంజయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అయితే గాని మల్లయ్య గౌడ్ , ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య ,కిషోర్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## –అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

పట్టణంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం స్థలాన్ని పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, హార్టికల్చర్ పిడి నాగయ్య, తహసిల్దార్ కవిత, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ఉప్పలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం అందజేత...



**నూతనకల్,.. ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన ముషం ఉప్పలయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బైకుపై నుండి జారిపడగా కాలు చేయి విరగడంతో వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయంగా 40 వేల రూపాయలను మంగళవారం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్టంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ మాజీ ఎంపీటీసీలు మట్టపల్లి గంగయ్య యాదవ్ తండు శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య పొన్నాల వాసిరెడ్డి సవన్నయ్య రాఘవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నెల్లుట్ల రవి జటంగి వెంకన్న వీరబోయిన గురువయ్య వెంకన్న సోమయ్య కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు మోడల్ స్కూల్లో హెచ్.పి.వి వ్యాక్సినేషన్ అవగాహన.

**నాగారం ఏప్రిల్ 21ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని వర్ధమానుకోట కేజీబీవీ, పసునూరు మోడల్ స్కూల్లో మంగళవారం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్.పి.వి)వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల ఆరోగ్య శాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహణ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వై నాగరాజు, పల్లె దావకాన డాక్టర్ నజీమా మాట్లాడుతూ 14 సంవత్సరాలు పైబడి 15 సంవత్సరాలలోపు బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.విద్యార్థినులకు హెచ్.పి.వి వైరస్ వల్ల కలిగే ప్రమాదాలపై మండల వైద్యాధికారి అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా సర్వైకల్ క్యాన్సర్ నివారణలో ఈ టీకా ప్రాముఖ్యతను వివరించారు. నిర్ణీత వయసు కలిగిన విద్యార్థినులకు వైద్య బృందం ఆధ్వర్యంలో వ్యాక్సిన్ ఇచ్చారు.వర్ధమాన కోట కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ షిరిన్,పసునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ,విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు వ్యాక్సిన్ వేయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రామచంద్రు,హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ ,ఏఎన్ఎం లక్ష్మీబాయి,ఆశ వర్కర్లు సుజాత,సుశీల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేద విద్యార్థుల చదువుకు చేయూత

## అధికారం ఉన్న లేకపోయినా సుశీలమ్మ ఫౌండేషన్ సేవ చేయడం ఆగదు

**మునుగోడు, ఏప్రిల్,21, ( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పేద విద్యార్థులు చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం(2025-2026) లో ప్రథమ స్థానం ద్వితీయ స్థానం తృతీయ స్థానం పొందిన విద్యార్థిని విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు..ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత ఏడాది జులై 6న, 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000, 10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు... అదే స్పూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు.. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది... ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్పూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్పూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని




ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకురావాలని కోరారు.మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ 2026లో జయ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్



తెలిపారు.మంగళవారం ఆ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుండి 5గురు విద్యార్థులు 99కి పైగా పర్సంటైల్, 26 మంది విద్యార్థులు 90 ఆ పైన పర్సంటైల్, 74 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. ఎన్.సాయి రిత్విక్ 99.55, జి.శ్రీనిక 99.43, ఎస్.ఆశువర్ధన్ 99.36, ఎం.రితిన్ శెట్టి 99.23, సిహెచ్.శివకుమార్ 99.09, ఎస్ కె.నేహా 98.68, డి.సిరి 97.16, ఎండి.హాదియ 96.96, జీ.వంశీ 96.09, జి.హర్షిత 95.92, వి.గౌతమ్ కుమార్ 95.71 పర్సంటైల్ సాధించారని తెలిపారు. ఆల్ ఇండియా అన్ని కేటగిరీలలో 115, 563, 862, 963 ర్యాంకులతో పాటు 5 వేల లోపు 10 ర్యాంకులు, 10 వేల లోపు 18 ర్యాంకులు సాధించారని తెలిపారు.అద్భుత ప్రతిభను కనబరిచిన విద్యార్థులను,ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులను ఆయనతో పాటు కళాశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి అభినందించారు.

# సంక్షేమ వసతి గృహాలలో సమస్యలపై నివేదికలు అందించాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**

సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలపై సత్వరమే నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా సూర్యాపేటలోని కేజీబీవీని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీలు సక్రమంగా రిజిస్టర్ నిర్వహించాలని, రోజు వారీగా స్టాక్ వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాలలో వసతి గృహాలలో నెలకొన్న సమస్యలతో పాటు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలలో రిపేర్లను గుర్తించి నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.రిపేర్ల కోసం నివేదికను అందించాలని తెలిపారు.గతంలో కంటే ప్రస్తుతం వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి పెట్టి రెగ్యులర్ గా మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు.వేసవి సెలవుల నేపథ్యంలో వసతి గృహాలలో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.వసతి గృహాలలో రెగ్యులర్ గా పేరెంట్స్, టీచర్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని విద్యార్థుల సమస్యలపై చర్చించుకోవాలని సూచించారు.ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.అనంతరం వంట శాల, స్టోర్ గదులను, లివింగ్ రూమ్ లను పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మెనూపై సంతృప్తి వ్యక్తం చేశారు.కేజీబీవీలో ఫ్యాన్లు, మైనర్ రిపేర్ల కోసం




కలెక్టర్ అవైలబుల్ నిధుల నుండి రూ.50వేలు అందించారు.అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి డిబేట్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఓ.నారాయణమ్మ, జిసిడిఓ పుల్లమ్మ పాల్గొన్నారు.



# పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):**

చిన్నారులలో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు అన్నారు.మంగళవారం సూర్యాపేట మండలంలోని యాండ్లపల్లి గ్రామంలో సూర్యాపేట ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.పోషణ్ పక్వాడా కార్యక్రమంలో చిరుధాన్యాల ప్రయోజనాలు,వినియోగంపై అవగాహన కల్పించారు.వీటితో పాటు చిన్నారులకు కథలు,మెదడు పని తీరు,చిన్నతనంలోనే విద్యాభ్యాసం వంటి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి రోజు తీసుకునే ఆహారం స్థానంలో పోషకాలు మెండుగా ఉండే చిరుధాన్యాలు తీసుకోవడం వలన విటమిన్లు,ప్రోటీన్లు,ఖనిజ లవణాలు లభిస్తాయన్నారు.దీంతో రక్తవృద్ధి ఎదుగుదల,రోగనిరోధక శక్తి పెరగడంతోపాటు జీవక్రియ మెరుగుపర్చడంతో శరీరం సమర్థవంతగా పనిచేస్తుందన్నారు.



# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సుదగాని నాగేశ్వరరావు,శనగల యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ కంటి హాస్పిటల్,సూర్యాపేట వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు,రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు,జర్నలిస్టులు,అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# హిందుత్వం అంటే జీవన విధానం మతం కాదు

## -శ్రీశైలం రాష్ట్రీయ సాధు పరివార్ అధ్యక్షులు శ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామీజీ

**మర్రిగూడ, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి )**

:హిందుత్వం అంటే జీవన విధానం అని మతం కాదని శ్రీశైలం రాష్ట్రీయ సాధు పరివార్ అధ్యక్షులు శ్రీశ్రీ శ్రీనివాసనంద స్వామీజీ అన్నారు.రాష్ట్రీయ స్వయంసేవ సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మర్రిగూడ మండల కేంద్రంలోని శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన హిందూ సమ్మేళనానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం తెలంగాణ ప్రాంత సహకార్య ఉప్పలంచల మల్లికార్జున్, సామాజిక పర్వతాలు సంధ్యారాణి తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం తెలంగాణ ప్రాంత సహకార్య ఉప్పలంచల మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడం కోసం ఆర్ఎస్ఎస్ ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు.హిందువులని ఏకతపై తీసుకురావడానికి హిందూ



సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని ఈ మహత్తరమైనటు వంటి యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు,పలు రాజకీయ పార్టీల నేతలు,హిందూ సంఘాల నేతలు,పలు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి....!

## – జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

## దామరచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**దామరచర్ల, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్





బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండల కేంద్రంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో వచ్చిన ధాన్యాన్ని మాయిశ్చర్ వచ్చిన వాటికి వెంటనే కాంటాలు నిర్వహించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. ఐకేపీ కేంద్రాల్లో ఇప్పటివరకు ఎంతవరకు ధాన్యం కొనుగోలు చేశారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమను సంప్రదించాలన్నారు. గన్ని బ్యాగ్లు, లారీలు సమస్య లేకుండా చూస్తామని, రోజువారిగా కాంటాలను నిర్వహించాలని సూచించారు. కాంటాలు అయిన రైతులకు డబ్బులు వెంటనే చెల్లించే విధంగా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు రైతులకు మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసీల్దార్ జవహర్ లాల్, వాడపల్లి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏవో రుషేంద్రమణి, ఏఈవో పార్వతీ, వెలుగు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఆర్ లేని మొదటి పుట్టినరోజు బాధగా ఉంది

## వేడుకలు వద్దు వీలైతే సేవా కార్యక్రమాలు చేయండి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):గత 30 సంవత్సరాలుగా తన ప్రతి పుట్టిన రోజును మాజీ మంత్రి,దివంగత సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి జరుపుకున్నానని,ప్రస్తుతం ఆయన లేని బాధ మనసు నిండా ఉందని,అందుకే నేడు నిర్వహించే తన జన్మదిన వేడుకలను ఆడంబరాలు లేకుండా నిరాడంబరంగా జరపాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తన అభిమానులు నిరాశ చెందవద్దని, గత 30 సంవత్సరాలుగా ప్రతి పుట్టినరోజు వేడుకను అభిమాన నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డితో కలిసి నిర్వహించుకున్నానని అన్నారు.దామన్న పుట్టినరోజు అయినా తన పుట్టినరోజు అయిన ఒకేలా నిర్వహించుకున్నామని, అలాంటిది ఆయన లేకుండా జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం బాధగా ఉందన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తన జీవితమంతా ప్రజాసేవకు పాటుపడ్డారని, ఆయన బాటలో నడుస్తూ తన పుట్టినరోజున ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.తన పుట్టినరోజు సందర్భంగా ఏలాంటి కేకులు కట్ చేయకుండా,బాణాసంచాలు పేల్చకుండా వీలైతే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.



# బీబీనగర్ బీసీ రెసిడెన్షియల్ స్కూళ్లలో సృజనాత్మక పోటీలు అదనపు కలెక్టర్ భాస్కరరావు



**భువనగిరి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి న్యూస్)**

99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ప్రతిభను వెలికితీసే దిశగా నిర్వహించిన వివిధ సృజనాత్మక కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. మంగళవారం బీబీనగర్ మండలంలోని బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజు నిర్వహించిన కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు క్విజ్, ప్రసంగం, డిబేట్, నృత్యం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించారు. వివిధ సబ్జెక్టులపై విద్యార్థుల జ్ఞానం, ఆలోచనా సామర్థ్యాన్ని పరీక్షించేందుకు క్విజ్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పోటీల ద్వారా విద్యార్థుల్లో విశ్లేషణాత్మక దృష్టి పెంపొందుతుందని అన్నారు. అలాగే ప్రకృతి, సంస్కృతి, సామాజిక అంశాలపై విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహిస్తూ డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయగలిగామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహాల వంటగదులు, ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, పోషకాహారంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగించే పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆదేశించారు. పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్యాంసుందర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వివిధ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి )**

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 20 నుండి 26 వరకు నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మంగళవారం జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లోని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్, చిత్రలేఖన వంటి పోటీలు నిర్వహించడం జరిగిందని, ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, వారి పరిజ్ఞానాన్ని ప్రదర్శించడానికి మంచి అవకాశంగా భావించినట్లు తెలిపారు. ఈ పోటీల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, అంతేకాక చదువులో పోటీ తత్వం, నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, విద్యార్థి విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు మరింతగా దోహదం చేస్తాయని అన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లి భారం కావద్దనే...కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ నజరానా - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## 60 మందిలబ్ధిదారులకు చెక్కులు అందజేత

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**

పేదింటి ఆడబిడ్డల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే




ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పేరిట ఆర్థిక సహాయం అందజేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో మాడుగులపల్లి, వేములపల్లి మండలాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు 60.07 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా, పార్టీలకతీతంగా అర్హులందరికీ అందజేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు





సన్న బియ్యం, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి, వేములపల్లి తహసిల్దార్లు పావని, హేమలత, డిటి కోటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి...! - మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్

## పన్ను చెల్లింపులో ఐదు శాతం మినహాయింపు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజాజ్యోతి ):**

పన్నులు సకాలంలో చెల్లించి మిర్యాలగూడ పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అవసరమైన ఆదాయ వనరులను బలోపేతం చేయటం అత్యంత అవసరం అన్నారు. ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సుల రెన్యువల్ పై అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ బకాయిలను సకాలంలో చెల్లించాలని, పన్నుల చెల్లింపులు ఐదు శాతం రాయితీ పొందే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చి సకాలంలో పన్నులు చెల్లిస్తున్న సీనియర్ సిటిజన్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, సకాలంలో పనులు చెల్లించాలని కోరారు. లైసెన్సులు లేకుండా వ్యాపారాలు నిర్వహించడం, ఉద్దేశపూర్వకంగా పన్నులు చెల్లించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.




# ఇనుప రాడ్ల దొంగతనం ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

## సాగర్‌లో ఇనుప రాడ్ల దొంగతనంపై కేసు నమోదు

### - నిర్మాణ సామాగ్రిపై కన్నేస్తే కఠిన చర్యలు పట్టణ ఎస్ఐ ముత్తయ్య హెచ్చరిక

**నాగార్జున సాగర్,ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి**

హిల్ కాలనీలోని కెనాల్ సిటీ ఏరియాలో నిర్మిస్తున్న నీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ స్థలంలో ఇనుప రాడ్లను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను వాచ్‌మెన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు నాగార్జునసాగర్ పట్టణ ముత్తయ్య ఒక ప్రకటనలో తెలిపిన ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీ సోమవారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో,హిల్ కాలనీకి చెందిన జటావత్ మధు తండ్రి శ్రీను మరియు రాత్లావత్ మధు తండ్రి సోమ్లా లు కలిసి నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకు వద్దకు చేరుకున్నారు.అక్కడ పనుల కోసం నిల్వ ఉంచిన ఇనుప రాడ్లను దొంగతనంగా తరలిస్తుండగా,విధుల్లో ఉన్న వాచ్‌మెన్ వారిని గమనించి పట్టుకున్నారు.నిర్మాణ కాంట్రాక్టర్ సింగిరెడ్డి రాహుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్తయ్య వెల్లడించారు.ప్రభుత్వ ఆస్తులను,నిర్మాణ సామాగ్రిని దొంగిలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బుద్ధుని నాటిక కరపత్ర ఆవిష్కరణ

- మాజీ మంత్రి మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి
- హాలియాలో బుద్ధునితో నా ప్రయాణం మహా నాటిక ప్రదర్శన





**నాగార్జునసాగర్ ఏప్రిల్ 21 ప్రజ జ్యోతి**

అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ రూపొందించి న బుద్ధునితో నా ప్రయాణం కరపత్రాన్ని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ బుద్ధుని బోధనలు,బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో సామాజిక విలువలను చాటిచెప్పే ఈ నాటిక దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోందని కొనియాడారు. ఈ నాటిక ప్రదర్శనను శ్లోక స్కూల్,హాలియా, లో ఏప్రిల్ 24,బుధవారం సాయంత్రం 6 గంటల ప్రదర్శన జరగనుందని అన్నారు,తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగరావు,రచయిత కస్తూరి ప్రభాకర్,జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వ రామారావు.కుల వివక్షనను మూఢనమ్మకాలను వ్యతిరేకించే వారు,విద్యార్థులు,యువకులు మరియు విద్యావంతులు ఈ ప్రదర్శనను తిలకించి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ ఎంఈఓ శ్రీనివాస్, జేవీవీ నాయకులు జె.కొండల్ రెడ్డి, కందుకూరి సుదర్శన్,ప్రచార కమిటీ సభ్యులు మేదరి కిరణ్ కుమార్,ఆడెపు శివకుమార్,స్వతంత్ర బాబు,ప్రజా గాయకుడు కంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్,**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలను పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిందని ప్రస్తావించారు. ఆర్టీసీ ప్రతినిధులంతా ఆ కమిటీకి కార్మికుల సమస్యలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తాను అధికారుల దగ్గర చర్చించి సమస్యలు పరిష్కరి స్తామని చెప్పుకొచ్చారు. ఉద్యోగులుగా మీరు.. ప్రభుత్వంగా తాము కలిసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి -- అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**భువనగిరి ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి న్యూస్)**

రైతులు పండించిన ధాన్యం కుప్పలను తేమ శాతం పరిశీలించి వెంటనే కాంటా వేసి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖకు చెందిన ఏ డి ఏ లు, ఎమ్ఏఓలు, ఏఇఓ లు తో పాటు మార్కెటింగ్, కోఆపరేటివ్, సివిల్ సప్లైస్ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఏఇఓ లు ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తేమ శాతం పరిశీలించాల్సిన బాధ్యత తీసుకోవాలని సూచించారు. వరి కుప్పలను పరిశీలించి నాణ్యతను నిర్ధారించాలన్నారు. అన్ని కుప్పల్లో తేమ శాతం సరిగ్గా వచ్చిందో లేదో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు. అశ్రద్ధ వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి ప్రతిరోజూ స్ప్రెడ్ షీట్ రూపంలో ఉదయం పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

ధాన్యం పరిశీలనలో నిర్లక్ష్యం చేయకుండా, ఉదయం 6 గంటల నుంచే ఫీల్డ్‌లో ఉండాలని, నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా





సరఫరాల మేనేజర్ హరికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత.. జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుంది

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్లగొండ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు వచ్చేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అక్రెడిటేషన్ కమిటీ పై ఉంటుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ పరిచయ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే గురుతర బాధ్యత పత్రికలు, చానళ్లపై ఉందని, అలాంటి విధులు నిర్వహించే





జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డులు అర్హత ఉన్న వారికి అందాలని, ఆ విధంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతనంగా ఎంపికైన అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు గార్లపాటి కృష్ణారెడ్డి, జి.జయశంకర్, జి. వాసుదేవులు,సి హెచ్ సాంబశివారెడ్డి, ఖాజా అహ్మద్ ఫహీముద్దీన్, దాస్, కే. దైవాదీనం,వై. చంద్రశేఖర్ రెడ్డి, కె. బజరంగ్ ప్రసాద్,ఎన్. బాలరాజు లకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువ సమర్పించారు.నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి, సూర్యాపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ మల్లేశం, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ఉన్నారు.



# ఇరాన్‌తో చర్చలకు రమ్మంటే వస్తా: డొనాల్డ్ ట్రంప్

**హైద్రాబాద్**

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరాన్ నాయకత్వంతో నేరుగా సంప్రదింపులు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనప్రాయంగా పేర్కొన్నారు.'వారు కలవాలనుకుంటే.. మా దగ్గర చాలా మంది సమర్థులైన వ్యక్తులు ఉన్నారు. ఒకవేళ వారు నేరుగా నన్నే కలవాలనుకున్నా నాకు అభ్యంతరం లేదు. ఇరాన్ నేతలను కలిసి శాంతి చర్చల గురించి మాట్లాడేందుకు నేను సిద్ధమే' అని ట్రంప్ ప్రకటించారు. నేరుగా కాకపోయినా వర్చువల్‌గా అయినా ట్రంప్ పాల్గొనే అవకాశం ఉన్నట్టు సమాచారం. కాగా, ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని పొడిగించే అవకాశం ఉందని అమెరికా మాజీ సీఐఏ చీఫ్ డేవిడ్ హెచ్ పెట్రయాస్ అభిప్రాయపడ్డారు . కాగా, పాకిస్థాన్ వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య రెండో దఫా శాంతి చర్చలు జరుగుతాయా, లేదా అనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమపై బెదిరింపులకు పాల్పడుతున్న నేపథ్యంలో.. వారితో చర్చలకు అంగీకరించే ప్రసక్తే లేదని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ అన్నారు. తమ నౌకల రవాణాపై దిగ్బంధనం విధించిన ట్రంప్ ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను దెబ్బ తీశారని అభిప్రాయపడ్డారు.

# తెలంగాణ ఐఏఎస్‌పై అవినీతి ఆరోపణలు.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ**

: తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్ కుమార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి ఢిల్లీ హైకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఐఏఎస్ అధికారిపై వచ్చిన ఫిర్యాదును మూడు నెలల్లోగా తేల్చాలని కేంద్రాన్ని ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ కాంట్రాక్టర్ల నిధులతో ఐఏఎస్ అధికారి కుమార్తె వివాహం నిర్వహించారని, అది నిబంధనలకు విరుద్ధమని పేర్కొంటూ కోర్టులో పిటీషన్ దాఖలైంది. ఫైవ్ స్టార్ హోటల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలకు సంబంధించిన ఖర్చులను కాంట్రాక్టర్లే భరించారని పిటీషనర్ ఆరోపించారు. నాలుగేళ్లుగా కేసు విచారణలో ఎలాంటి పురోగతి లేకపోవడంపై ఢిల్లీ హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ ఫిర్యాదుపై తార్కిక ముగింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అధికారం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉం దన్న ఢిల్లీ హైకోర్టు.. ఈ ఫిర్యాదుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

# కష్టానికి మారుపేరు వడ్డెరులు..









## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేటెడ్ పోస్టులలో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం..

**నల్గొండ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

నల్లగొండలోని ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో జరిగిన అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టానికి మారుపేరు వడ్డెరులు అని అన్నారు.రాష్ట్రంలో చిన్న చిన్న కాంట్రాక్టు పనులతో పాటు నిరంతరం కష్టపడుతూ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి రావలసిన పెండింగ్ బిల్లు అన్నింటిని కూడా విడుదల చేశాం అని తెలిపారు. వచ్చే నెలలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టులలో వడ్డెరులకు ప్రాధాన్యత కల్పిస్తాం అన్నారు.వడ్డెరలకు సంబంధించి ఏ సమస్య ఉన్న వారిని సీఎం దగ్గరికి తీసుకెళ్లి పరిష్కరిస్తా,అదే విదంగా నల్గొండ జిల్లా కేంద్రంలో వడ్డరుల సంక్షేమ సంఘం భవనాన్ని పూర్తి చేయిస్తా అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవద్దు.. ఈసీ కీలక ఆదేశాలు

**తిరువనంతపురం:**

కేరళలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓట్ల లెక్కింపు ముందువరకూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్ట్రాంగ్ రూమ్‌లు తెరవరాదని ఆదేశాలిచ్చింది.కోజికోడ్‌లోని పెరంబ్ర నియోజకవర్గంలో ఈవీఎంలు ఉంచిన స్ట్రాంగ్‌రూమ్‌ను తెరిచారని, పాలక్కాడ్‌లోని నెన్మర నియోజకవర్గంలో మరో స్ట్రాంగ్ రూమ్‌ను తెరిచేందుకు ప్రయత్నించారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కేరళ చీఫ్ ఎలక్టోరల్ అధికారి రతన్ యు కేల్కర్ తాజా ఆదేశాలు జారీ చేశారు. స్ట్రాంగ్‌రూమ్‌లు కానీ, సీల్‌వేయని రూములు కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రత, పారదర్శకత, భద్రతను పరిరక్షించేందుకు అధికారులంతా ఈ సూచనలను పాటించాలని కోరారు.కాగా, ఏ ఒక్క స్ట్రాంగ్ రూమ్‌ను తెరవలేదని కోజికోట్ జిల్లా యంత్రాంగం వివరణ ఇచ్చింది. పోలింగ్ రికార్డుల వెరిఫై, అప్‌డేట్ కోసం సీల్ చేయని మెటీరియల్ రూమ్‌ను అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో తెరిచినట్టు జిల్లా ఎన్నికల అధికారిగా కూడా ఉన్న కలెక్టర్ స్నేహిల్ కుమార్ సింగ్ తెలిపారు. బిల్డింగ్ మొదటి అంతస్తులోని సీల్ వేసిన గదిలో ఈవీఎంలు, వీవీపాట్‌లు ఉన్నాయని, కేంద్ర పరిశీలకులు, అభ్యర్థుల ఏజెంట్ల పర్యవేక్షణలో ఉన్న ఈ సీల్డ్ గదిని ఎవరూ తెరవలేదని చెప్పారు. 140 నియోజకవర్గాలున్న కేరళ అసెంబ్లీకి పోలింగ్ ఏప్రిల్ 9న జరిగింది. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు: ఎంపి అర్వింద్

**హైదరాబాద్:**

భూముల ధరలు దేశవ్యాప్తంగా పెరిగాయని బిజెపి ఎంపి అర్వింద్ తెలిపారు. మాజీ సిఎం కెసిఆర్ చెప్పినవన్నీ కేంద్రం నిధులతో చేసినవేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 72 ఏళ్ల వయసులోనూ కెసిఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలు, భారీగా బకాయిలు పెట్టి పోయారని విమర్శించారు. కెసిఆర్ హయాంలోనే సివిల్ సప్లయ్ లో అక్రమాలు ప్రారంభమయ్యాయని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆనాటి నుంచి కెసిఆర్ కోవర్టు అని అర్వింద్ తెలియజేశారు. కేంద్రం తెచ్చిన బిల్లులో కరెంట్ మీటర్ అనేది లేనేలేదని, రైతుల వద్ద కరెంట్ బిల్లు వసూలు చేయాలని కేంద్రం ఎక్కడా చెప్పలేదని అన్నారు. ఆదివాసీలకు పోడుభూములకు పట్టాలు ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారని, ఆదిలాబాద్ లో పోడుభూముల పట్టాలు అడిగిన మహిళలపై దౌర్జన్యాలు చేయించారని మండిపడ్డారు. తెలంగాణలో రైతులను ఆదుకోలేదు